మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

శుక్రవారం 2 ఫిబ్రవరి 2024 పేజీలు 8

# చేరుతారా...? చేర్చుకుంటారా...?

- మల్కాజ్‌గిరి ఎంపి టికెట్ ఆశిస్తున్న మర్రి జనార్ధన్ రెడ్డి
- ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలతో మంతనాలు, బిఆర్‌యస్‌లో కుదుపు
- అయోమయంలో నాగర్‌కర్నూల్ కార్యకర్తలు, నేతలు
- కూచుకుళ్ళ వర్గంతో సఖ్యత కుదిరేనా అంటూ సందేహాలు, అపోహాలు
- సోషల్ మీడియా ప్రచారంతో వేడెక్కిన రాజకీయ చర్చలు, మల్లగుల్లాలు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** రాజకీయ భవిష్యత్ కోసం నాయకులు వెంపర్లాడుతున్నారు. ఏ నిర్ణయం తీసుకుంటే బాగుంటుదనే విషయంలో కూడా గోప్యత పాటిస్తుండడంతో తాము నమ్ముకున్న నాయకుడు ఎక్కడ వెల్లితే అక్కడే ఉండిపోవాలా... అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మాజీ ప్రజా ప్రతినిధులు అనుసరిస్తున్న దోరనితో కార్యకర్తలు, అనుచరులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకు బిఆర్‌యస్ పార్టీలో నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎమ్మెల్యేగా పదేళ్ళపాటు ఓ వెలుగు వెలిగిన సిట్టింగ్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి తన రూటు మార్చుకుంటున్నారా? అంటే అవును అనే సంకేతాలే కన్పిస్తున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌యస్ తరపున నాగర్‌కర్నూల్ నియోజక వర్గం నుండి పోటీచేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయిన మర్రి జనార్ధన్‌రెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నట్లు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆయన ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజీనామా చేసిన మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానం నుండి పోటీచేసేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఆ సీటును ఆశిస్తుండడంతో పాటు ఇందుకు ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలతో మంతనాలు కూడా సాగిస్తున్నారని పలువురు అంటున్నారు. దీంతో నాగర్‌కర్నూల్ బిఆర్‌యస్ పార్టీకి భారీ కుదుపు తప్పదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మర్రి జనార్ధన్ రెడ్డి బిఆర్‌యస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారా? ఒకవేళ చేరితే కాంగ్రెస్ పెద్దలు చేర్చుకుంటారా...? అనే సందేహం కలుగుతుంది. ఇదిలా ఉండగా అసేంబ్లీ ఎన్నికల్లో రాజకీయంగా బద్ధ శత్రువులుగా పోటీ బడిన మర్రి వర్గం, కూచుకుళ్ళ వర్గంలో ఇప్పుడు తాజా పరిమాణాలు ఏమేరకు దారితీస్తాయోనని ఆ నియోజకవర్గంలో చర్చ జరుగుతుంది. కాంగ్రెస్‌లోకి మాజీ ఎమ్మెల్యే మర్రి చేరిపోతే మల్కాజ్‌గిరి నుండి పోటీచేసేందుకు అవకాశం వస్తే ఇక్కడి కూచుకుళ్ళ వర్గం అందుకు సమ్మతిస్తుందా ఈ ఇరు వర్గాల మధ్య రాజకీయ వైరం తొలిగిపోయి సయోధ్య కుదిరిందా లేదా అనే ప్రశ్నలు చక్కర్లు కొడుతున్నాయి. మొత్తంపై సోషల్ మీడియాలో మర్రిపై వచ్చిన వార్తలు వైరల్ అవుతున్నాయి.

## ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తను.. గుండెల్లోపెట్టి చూసుకుంటా..

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** తనను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు పనిచేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటానని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి పట్టణంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్లో ఏర్పాటు చేసిన ప్రజా కృతజ్ఞత సభ కు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ మల్లు రవి, రాష్ట్ర యువజన అధ్యక్షులు శివసేనరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ తరపున తాను ఎన్నికల బరిలో ఉన్న సమయంలో కొన్ని గ్రామాలకు పోలేకపోయినా కొందరి కార్యకర్తలను కలవలేకపోయినా వారు గొప్ప మనసుతో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సర్పంచుల బాగోగులను పట్టించుకోని ప్రభుత్వం నేడు సర్పంచుల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఆయన విమర్శించారు. మొన్నటిదాకా స్థానికంగా మంత్రిగా కొనసాగిన వ్యక్తికి ప్లానింగ్ బోర్డ్ కమిషన్ వైస్ చైర్మన్ పదవి పొందిన నాడు తిరుపతికి వెళ్లేందుకు దారి ఖర్చులకు సహాయం చేసింది నేనేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆర్టిసి బస్సులో ప్రయాణం చేసే వ్యక్తి నేడు ఎన్ని కబ్జాలకు పాల్పడితే నేడు బెంజ్ కార్లో తిరుగుతున్నాడో ప్రజలకు చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల గురించి ఇష్టానుసారంగా మాట్లాడితే మేము అంతకు రెండింతలు మాట్లాడాల్సి వస్తుందని మీరు గుండు సూదితో గుచ్చితే మేము గడ్డపారతో గుచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అధికారంలో లేని నాడే మీ తాటాకు చప్పుల్లకు భయపడలేదని నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని మర్చిపోకూడదన్నారు. రానున్న కాలంలో తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయడం ఖాయమని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి నియోజకవర్గం లో మేఘా రెడ్డి అదే పనిలో ఉంటారని ఆయన హెచ్చరించారు. సమవుజ్జి కాదన్న నాయకుడు నేడు ఓటమిపాలై విశ్రాంతి తీసుకుంటున్నాడని సమవుజ్జి నేడు ఎవరికి లేదని ఆయన ఎద్దేవ చేశారు. మొన్నీ మధ్య కొత్తగా బీఆర్ఎస్ లో చేరిన నాయకుడు ఒకసారి పునరాలోచించుకోవాలని తాను రాజకీయాల్లో ఉన్న నాడు ఎన్ని రకాలుగా ఆర్థిక సహాయం పొందాడో ఆలోచించుకొని

మిగతా 2లో

## ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం - ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తామని మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. విద్యా యాత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం అయిన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మాడ్రన్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు డిజిటల్ కాంటెంట్ స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు. ప్రతి పాఠశాలలో కనీస సౌకర్యాలైన టాయిలెట్లు, తాగునీరు ,ఇతర వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలో లైబ్రరీలను ఏర్పాటు చేయడమే కాకుండా, ప్రతి పాఠశాలకు విద్యామిత్ర మ్యాగజైన్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని త్వరలోనే విద్య మిత్రమ్యాగజైన్ ను ప్రారంభించనున్నట్లు ఆయన

మిగతా 2లో

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యం
- సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచందర్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పాలనతోనే దేశ అభివృద్ధి సాధ్యమని, రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితో కాంగ్రెస్ విజయం తథ్యమని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచందర్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలమూరు పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని మక్తల్ నియోజకవర్గంలో చేపట్టిన పాలమూరు న్యాయ యాత్ర గురువారం రెండవ రోజు విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా మక్తల్ మండలంలోని కర్ని, ఖానాపూర్, మక్తల్ నియోజకవర్గ కేంద్రాల్లో పాదయాత్రను చేపట్టి, ప్రజలను ఉద్దేశించి వారు ప్రసంగించారు. కాంగ్రెస్ పాలనలో 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో దాదాపు 52 లక్షల మందికి ఇందిరమ్మ ఇండ్లను కట్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. పేద ప్రజలు ఆకలితో అలమట్టించవద్దు అనే ఉద్దేశంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. దళిత, గిరిజనుల సంక్షేమం కోసం ఉచితంగా భూములను పంచిపెట్టిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. అలాగే బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను చేపట్టి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం జరిగిందన్నారు. ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను గుర్తించిన సోనియమ్మ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ చారిత్రక నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. కానీ గత పదేళ్లుగా ప్రధాని నరేంద్ర మోడీ, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ప్రజలపై ఎనలేని భారం మోపుతూ వారి ఆర్థిక స్థితిగతులను తలకిందులు చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత రెండు నెలల క్రితం ఎలాగైతే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగి ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా రాష్ట్రంలో

మిగతా 2లో

## మహిళా సమస్యలపై సమీక్ష



**పానగల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మహిళా సమైక్యలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారికత కేంద్రం ఆధ్వర్యంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం పై సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు శ్రీవాణి సలోమీలు సమీక్ష సమావేశంలో మాట్లాడారు, మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, కుటుంబ కలహాల సమస్యల పరిష్కారం, బాల్యవివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పై సమీక్షలో చర్చించారు. మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181 వినియోగించుకోవాలని వివరించారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం మహిళా శిశు సంక్షేమ శాఖలోని సాధికారత కేంద్రం అన్నివేళలా అందుబాటులో ఉంటుందని, ఈ విషయాన్ని గ్రామస్థాయిలోని మహిళా సంఘాలన్నింటికీ తెలియజేయవలసిన బాధ్యత విఓఏ లకు ఉందని తెలియజేశారు, సమావేశంలో గ్రామీణ అభివృద్ధి శాఖ డిపిఎం ప్రభాకర్, ఎపిఎం సక్రు నాయక్, వివోఏలు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి దరఖాస్తు చేసుకున్న మోపతయ్య



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరపున అవకాశం కల్పించాలని గాంధీభవన్ లో దరఖాస్తు సమర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మోపతయ్య అనంతరం మోపతయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో బడుగు, బలహీన వర్గాలకు అవకాశం కల్పించాలని గత 30 సంవత్సరాలనుండి నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ, అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయని. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి. పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశం ఇస్తే పోటీ చేస్తానని తెలిపారు. అధిష్టానం నిర్ణయమే శిరోదార్యం అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నిరంజన్, ఖాసీం, అశోక్, దేవ తదితరులు పాల్గొన్నారు.

## స్పందించిన అధికారులు సిబ్బంది



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** మున్సిపాలిలోని పైపాడులో ఒకటో వార్డు వాల్మీకి గుడి ముందు మిషన్ భగీరథ పై పగిలి విషయం పాఠకులకు తెలిసిన విషయమే 26న సూర్య పత్రికలు త్రవ్వారు వదిలేశారు. అనే కథనానికి స్పందించి అధికారులు సిబ్బంది మరమ్మతులు చేయడం జరిగింది.

## ప్రమాద బీమా రెండు లక్షల చెక్కును అందజేసిన మాజీ మంత్రి చిన్న రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శ్రీహరి కుటుంబానికి ఇన్సూరెన్స్ 2 లక్షల రూపాయల ను ఏఐసీసీ కార్యదర్శి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి అందజేశారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ క్రియాశీల సభ్యత్వం తీసుకొని పార్టీలో పని చేస్తూ ఉండేవాడు కాగా ఈ మధ్యకాలంలో యాక్సిడెంట్ లో మరణించడంతో ఆ రూపాయలను తండ్రి వెంకటయ్య కు రెండు లక్షల రూపాయలను అందజేశారు ఈ సందర్భంగా మాజీ మంత్రి చిన్నారెడ్డి ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇస్తూ మనోదర్యాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు అడ్వకేట్ కిరణ్ కుమార్, దిలీప్ కుమార్ యాదవ్ ,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్ తదితరులున్నారు.

## ఈ నెల 12న నులి పురుగులు దినోత్సవ కార్యక్రమం



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** ఈ నెల 12న నిర్వహించే జాతీయ నులి పురుగుల దినోత్సవ కార్యక్రమం పై మండల టాస్క్ ఫోర్స్ మీటింగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్ చంద్ర ఆద్వర్యంలో ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లల నుండి పెద్దల వరకూ అందరూ నులి పురుగులు మాత్రలు వాడాలి అని అన్నారు.1నుండి2 సంవత్సరాల వారికి సగం టాబ్లెట్ 2 నుండి 19 సంవత్సరాల వారికి 1 టాబ్లెట్ ఇవ్వాల్సి ఉంటుందని ఈ టాబ్లెట్ అన్ని అంగన్వాడి సెంటర్లో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో మిగిలిన వారికి గుర్తించి వాళ్ళ ఇంటి దగ్గరనే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డ వెంబడే మెడికల్ ఆఫీసర్ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టాబ్లెట్ తీసుకొని మిగిలిన వారికి ఈ నెల 19వ తారీఖున అందరికీ టాబ్లెట్ మింగించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాసిల్దార్ మళ్ళికార్జున రావు హాజరై మాట్లాడుతూ ఇట్టి విషయాన్ని ఆశా కార్యకర్తలు అంగన్వాడీలు తెలియని వాళ్లకు తెలుపాలని సూచించారు.అదేవిధంగా విటమిన్ ఏ గురించి ఎనీమియా మరియు పల్స్ పోలియో తదితర విషయాల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాజరాజేశ్వరీ అంగన్వాడీ టీచర్ లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఘనంగా జములమ్మ ఆలయ పునః ప్రతిష్టాపన వేడుకలు





**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మఖ్తల్ పట్టణంలోని జములమ్మ ఆలయ పున ప్రతిష్టాపన వేడుకల్లో భాగంగా 3 వ రోజు పుణ్యవచనము, నవగ్రహ పూజ, దాన్యధివాసం, వివిధ దేవతల కలశారాధన, సర్వతో భద్రత మండల పూజ, నవదుర్గ పూజ, అమ్మవారికి విశేష పూజ, హెూమము సాయంత్రం శయాదివాసం నిర్వహించినట్లు దాతలు మనసాని వెంకటేష్, సరళ తెలిపారు. మనసాని రత్నమ్మ, నరసింహ గుప్తా జ్ఞాపకార్థం...ఆలయ పునర్నిర్మాణం పూర్తి చేయగా...పున ప్రతిష్టాపన వేడుకల్లో భాగంగా 3 వ రోజు హెూమము మనసాని కిరణ్, ప్రత్యూష దంపతులు నిర్వహించారు. ఆ తర్వాత అమ్మవారి విగ్రహానికి దాన్యధివాసం, అమ్మవారి విగ్రహాన్ని అన్ని ధాన్యలతో పూజ చేశారు.అమ్మవారికి విశేష పూజల తో విగ్రహ పునః ప్రతిష్టాపన ఉంటాయని, గ్రామ ప్రజలు అమ్మవారికి బోనాలు సమర్పించి, అంతరం అన్న ప్రసాదం ఇతర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు, నాలుగవ రోజు చివరి రోజు కావడంతో అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టాపనకు పట్టణ మరియు పరిసర గ్రామాల పుర ప్రముఖులు, ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని మనసాని వెంకటేష్ తెలిపారు, ఈ కార్యక్రమంలో బ్రాహ్మణులు శ్యాంసుందర్ జోషి, వంశీ క్రిష్ణ జోషి , విజయేంద్ర చారి,వేదమూర్తి,కార్తిక చారి, శేషగిరి, క్రిష్ణ చారి, శ్రావణ్, స్థానికులు మామిళ్ల కిష్టప్ప, రాజు, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం

### మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన - ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వమని నియోజకవర్గంలో ప్రతి గ్రామ గ్రామ అభివృద్ధి మా లక్ష్యం అని ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం నార్లోని కుంట, చిన్నరాజమూర్ గ్రామలలో ఈరోజు గురువారం నాడు పర్యటించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి.మొదటగా.నార్లోనికుంట గ్రామంలో గ్రామ సర్పంచ్ ప్రజలు కార్యకర్తలతో కలిసి..నూతన గ్రామపంచాయతీ భవనాని సిసి రోడ్లకు భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం .చిన్న రాజమూర్ గ్రామంలో సీసీ రోడ్లకు భూమి పూజ మరియు ఐమాక్స్ లైట్స్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం నార్లోన్ కుంట చిన్న రాజమురి లో ఏర్పాటు చేసిన సభ సమావేశంలో ప్రజలను ఉద్దేశించి .ఎమ్మెల్యే మాట్లాడుతూ.గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కోసం రోజుకు 12 నుండి 14 గంటలు ప్రజల కోసం పని చేస్తూ ప్రజాపాలన అందిస్తున్నారు.గత ప్రభుత్వం పాలకులు దేవరకద్ర నియోజకవర్గం అభివృద్ధి చేయకుండా, అక్రమంగా. సంపాదించుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు నెలలు కాకముందే బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సరికాదన్నారు.6 గ్యారంటీల్లో భాగంగా అతి తొందరలోనే మరో రెండు గ్యారెంటీలు అమలు చేసి తీరుతామన్నారు.బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు.నార్లోని కుంట, చిన్నరాజమూర్ గ్రామ సర్పంచ్ లు గ్రామ సమస్యల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సనుకూలంగా స్పందించారు. అనంతరం చిన్న రాజామురి గ్రామ ఉపసర్పంచి వార్డు సభ్యులు గ్రామపంచాయతీ కార్మికులను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో. దేవరకద్ర మండల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వివిధ గ్రామాల సర్పంచులు.దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంజల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి. రాజమూర్ సర్పంచ్. టీ.జేయమ్మ. స్థానిక ఎంపీడీవో శ్రీనివాసులు కాంగ్రెస్ మండల నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే తనయుడు



గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్: గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్ మండలం అల్వాపాడు గ్రామానికి చెందిన వీరేష్ కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.1.50 లక్షలు, పట్టణంలోని సుంకులమ్మ మెట్టు కు చెందిన శ్రీవల్లికకు రూ.75వేలు ఎల్ఓసి లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి, మరియు ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I Muchintala Ganesh S/o Muchintala Yesudasu Age: 37 year, Occ: Agriculture, R/o H.No: 13-98 Edulapur Village of Chinna Chinta Kunta Mandal In Mahabubnagar District.

That my Existing full name is **Uddala Ganesh**, but now I require to change my existing name as **Muchintala Ganesh**. Hense I request you kind authorities to correction of wrong entries occured in our records due to numerology.

## కుష్టి వ్యాధి నిర్మూలన పై అవగాహన కార్యక్రమం





**మిడ్జిల్ మెజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు కుష్టి వ్యాధి నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిపి ఎం ఓ ఎస్ నరసింహారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టి వ్యాధులు చర్మంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు చర్మం పొడిగా మారడం కనుబొమ్మల రెప్పల వెంట్రుకలు రాలిపోవడం వంటి లక్షణాలు ఉంటాయని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో హనుమంతరావు శ్రీనివాసులు హెల్త్ అసిస్టెంట్ దేవయ్య పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేతన జీవులను నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్

**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ లో నూతనంగా ఒక్క వెసులుబాటు కూడా కల్పించలేదని, వేతన జీవులను పూర్తిగా నిరాశపర్చిందని టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షులు రవి కుమార్, కార్యదర్శి ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త పన్నుల విధానంలో 80సి, 80డి, ఇంటి అద్దె,విద్య, గృహ రుణాలపై వడ్డీ తదితర మినహాయింపులు వర్తింపుజేయాలని మూడేళ్ళుగా సంఘాలు కోరుతున్నా పట్టించుకోకపోవడం అన్యాయమని అన్నారు. బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణలు చేసి, పన్నుల భారం తగ్గించి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు కాస్తయినా ఉపశమనం కలిగించాలని వారు కోరారు. ప్రత్యక్ష పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.

## గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సమ్మె



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ సమ్మె నోటీస్ 16- 02-2024న జరుగు సమ్మెకు సహకరించగలరని గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ కు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివుడు రాజు బాలరాజు అంజమ్మ చిన్నమ్మ లక్ష్మీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్థిక దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని ముచ్చింతల గ్రామంలో దేవరకద్ర మార్కెట్ వైస్ చైర్మన్ దశరథ్ రెడ్డి గారి పెద్ద అన్న బాల్ రెడ్డి మరణించడం జరిగింది. విషయం తెలుసుకుని వారి పార్థిక దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి.

## విద్యార్థులకు అల్పాహారం ప్రారంభం



**పానగల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని గురువారం ఎంపీటీసీ హైమావతి, మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ లు ప్రారంభించారు. పాఠశాల పూర్వ విద్యార్థులు రాంబాబు, కృష్ణారెడ్డి ల ఆర్థిక సహకారంతో అల్పాహారం ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు, పూర్వ విద్యార్థులు రాంబాబు, కృష్ణా రెడ్డి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాసు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి లోక జననాయకుడు కర్పూర్ ఠాకూర్ కు భారతరత్న అవార్డు ప్రకటించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా కమిటీ , పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమానికి బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల కోసం రైతుల కోసం బీసీల కోసం నిరంతరం కృషి చేసి సేవ చేసినటువంటి బీసీ నాయకుడు కర్పూర్ ఠాకూర్ కి భారతరత్న అవార్డు ఇవ్వడం సంతోషకరమన్నారు. దేశంలో అణగారిన కులాలకు చెందిన దేశ సేవ చేసిన వాళ్లని గుర్తించి పద్మశ్రీ , పద్మ విభూషణ్, భారతరత్న అవార్డు ఇవ్వడం నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, వనపర్తి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సీతారాములు, బిజెపి ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు అశ్విని శ్రీనివాసులు, బిజెపి సీనియర్ నాయకులు నందకుమార్, నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు రమేష్ లు మాట్లాడుతూ.. వెనుకబడిన కులాలను చెందినటువంటి నాయి బ్రాహ్మణ కులానికి చెందిన కర్పూర్ ఠాకూర్ సేవలను గుర్తించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవార్డు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నాయి బ్రాహ్మణ పట్టణ అధ్యక్షులు మోహన్ , మోడీ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. నాయి బ్రాహ్మణ జిల్లా నాయకులు పట్టణ నాయకులు అందరూ మోడీ ప్రభుత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్ , జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆశన్న, బిజెపి జిల్లా నాయకులు గోవింద్ , డాక్టర్ శ్రీనివాసులు , వివిధ మండలాలకు చెందిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కరాటే ప్రపంచ ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాధించిన గీతిక...

### విద్యార్థిని గీతికను ఘనంగా సన్మానించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ సిబ్బంది...



**బాలానగర్ మేజర్ న్యూస్ :** హైదరాబాద్ లో ప్రపంచ కరాటే ఛాంపియన్షిప్ అండర్ 12 సంవత్సరం లోపు విద్యార్థులకు నిర్వహించిన కరాటే పోటీలలో బాలనగర్ విద్యార్థిని గీతిక బంగారు పతకాని మొదటి బహుమతి సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ తెలిపారు గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా గురువారం విద్యార్థిని గీతికను పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వలన ఆత్మరక్షణ క్రమశిక్షణ సమయపాలన వంటి మంచి అలవాట్లు పెంపొందుతాయని తెలిపారు పాఠశాల బాల బాలికలు బాగా చదివి తల్లితండ్రులకు గురువులకు గ్రామానికి మంచి పేరు తేవాలని ఉన్నత శిఖరాలను అధిరోహించి పుట్టిన గ్రామాముతో పాటు దేశానికి సేవ చేయాలని విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుజాత దేవి, రాధిక, శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### - ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ





**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం తప్పకుండా విద్యార్థులకు అందించాలన్నారు ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ. మఖ్తల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఏబీవీపీ సభ్యులు పరిశీలించారు. పౌష్టికాహార పదార్థాలతో పాటుగా వంటకాలను రుచికరంగా వండాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పిల్లలతో కలిసి భోజనం చేశారు. భోజనాల గురించి విద్యార్థులతో కలిసి ముచ్చటించారు సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ... ఆహారంలో కొన్ని సమయాల్లో అంత రుచిగా ఉండడం లేదని మెనూ ప్రకారం కూడా అందడం లేదని విద్యార్థులు తెలిపారు. ఈ విషయమై కాంట్రాక్టర్ ను వివరణ అడగ్గా మెనూ వివరాలు తనదగ్గర లేవని గురువారం సాయిబాబా ఆలయంలోకి ఎక్కువ విద్యార్థులు భోజనం చేయడానికి వెళ్తారని అందుకని మెనూ ఐటమ్స్ ప్రిపేర్ చేయలేదని సమాధానమిచ్చారు.అనంతరం ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ కలుగచేసుకుని కాంట్రాక్టర్ ఆహారపదార్థాల నాణ్యత మీద విద్యార్థుల ఆరోగ్యం దృష్టి పెట్టాలని మెనూ ప్రకారం మధ్యాహ్న భోజన పదార్థాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ సభ్యులు వినయ్ , రాజు, సురేష్ , నితిన్, మురళీదర్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్. శివకుమార్



**అల్లంపూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ మెడికల్ మరియు హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్ .శివకుమార్ ఎంపిక కావడం జరిగింది. గురువారం రోజు హైదరాబాద్ లోని సచివాలయంలోని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శాంతి కుమార్ గౌడులు, ఎంపిక పత్రాన్ని ఎన్ .శివకుమార్కు అందజేశారు. జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న ఎన్ .శివకుమార్ యూనియన్ కొరకు అహర్నిశలు కష్టపడుతున్నాడని ఎవరికి ఆపద వచ్చినా వెంటనే స్పందించే వ్యక్తిగా శివకుమార్ను ఎంపిక చేయడం జరిగిందని యూనియన్ అధ్యక్షులు తెలిపారు. అల్లంపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో కంప్యూటర్ ఆపరేటర్ గా మిగిలి నిర్వహించే ఎన్ శివకుమార్ హాస్పిటల్ కు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులే తన కర్తవ్యం గా నిర్వర్తించి అంచలంచలుగా అటు యూనియన్ నాయకులతో ఇటు అధికారులతో ముందుకు వెళుతున్నడంతో యూనియన్ లోని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యత చేపట్టడంతో తోటి సిబ్బంది అల్లంపూర్ ప్రజలు ఎన్ . శివకుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బిక్షపతి ,సుభాష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన యువకుడి పోరాటం

### - హర్షం వ్యక్తం చేస్తున్న పెన్షన్ లబ్ధిదారులు, గ్రామస్తులు





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతి నెల ఇచ్చే వృద్ధాప్య , వితంతువు, వికలాంగుల పెన్షన్ డబ్బులు తీసుకోవడానికి వనపర్తి మండల పరిధిలోని కాశింనగర్ పెన్షన్ లబ్ధిదారులు గత కొన్నేళ్లుగా నరకయాతన అనుభవించేవారు.ప్రతి నెల వచ్చే పెన్షన్ డబ్బుల కోసం ప్రక్కనే ఉన్న మరో గ్రామం తిరుమలాపురంకి 5 కిలోమీటర్లు వెళ్లి నెలనెల పెన్షన్ తెచ్చుకునేవారు.ఆ సమస్యను ప్రజాప్రతినిధులు ,ఉన్నతాధికారులదృష్టికి లబ్ధిదారులు ,గ్రామస్తులు తీసుకెళ్లిన కూడా ఎవరూ పట్టించుకోలేదు.ఇటీవలే అదే గ్రామానికి చెందిన రేవల్లి రాములు అనే యువకుడు ఈ సమస్యను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, పోస్టల్ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారుల దృష్టికి మెయిల్ ,పోస్టల్ ద్వారా పిర్యాదు చేశారు.అలాగే ఇటీవలే లబ్దిదారులు,గ్రామస్థులతో కలిసి రాములు కలెక్టరేట్ లో ప్రజావాణిలో భాగంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంధ్ లాల్ కి కూడా పిర్యాదు చేశారు.వెంటనే స్పందించి చర్యలు చేపట్టిన అధికారులు ఫిబ్రవరి నెలకు సంబంధించిన పెన్షన్ డబ్బులను గ్రామంలోనే ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడంతో గురువారం గ్రామంలోనే పెన్షన్ డబ్బులు లబ్ధిదారులకు ఇచ్చారు.గత కొన్నేళ్లుగా ప్రజాప్రతినిధుల వల్ల కానీ సమస్యను రాములు అనే యువకుడు పరిష్కరించడంతో గ్రామస్తులు అతనికి కృతజ్ఞతలు తెలిపారు.

## బండారు లక్ష్మయ్య భౌతిక దేహాన్నికి నివాళ్ళు అర్పించిన కాంగ్రేస్ పార్టీ నాయకులు



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండలం బెక్కెం గ్రామానికి చెందిన లస్కర్ ఉద్యోగి బండార్ లక్ష్మయ్య నిన్న ఉదయం అనారోగ్యంతో మరణించారు. నేడు గ్రామంలో వారి ఇంటిదగ్గర బండార్ లక్ష్మయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. మండలానికి చివరి ఆయకట్టుకు సాగునీటి కోసం నిజాయితీగా పని చేసిన వ్యక్తి నేడు ఆకస్మికంగా మృతి చెందడం చాలా బాధాకరమైన విషయం అంటూ లస్కర్ లక్ష్మయ్య మరణం చిన్నంబావి మండల రైతాంగానికి ఒక లోటు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో జంగ బిచుపల్లి యాదవ్, పసుపుల రంజిత్ కుమార్, వడ్డెమాన్ బిచ్చన్న, హోటల్ రాముడు, దేవని కృష్ణ, ఓమేష్ నాయుడు, కురుమూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## బీసీ సేన జిల్లా కార్యదర్శిగా శ్రీశైలం యాదవ్ ఎన్నిక



**బాలానగర్ మేజర్ న్యూస్ :** బీసీసేన మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి గా బాలనగర్ మండల పరిధిలోని మోతీ ఘనపూర్ గ్రామానికి చెందిన శ్రీశైలం యాదవ్ ను నియమించారని ఈ నియామక పత్రాన్ని బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ షాద్ నగర్ నియోజకవర్గం కేంద్రం లోని బీసీ భవన్ లో అందజేశారని శ్రీశైలం యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల ఐక్యతతో పాటు బీసీల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని నాపై నమ్మకంతో ఈ పదవిని అప్పజెప్పినందుకు రాష్ట్ర బీసీ సేన నాయకులకు మరియు జిల్లా బీసీ సేన నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రిటైర్డ్ హెడ్ మాస్టర్ మృతి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ కరణం లక్ష్మణ్ రావు (82) అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. లక్ష్మణ్ రావు స్వగ్రామం రామాపురం.వారు నలుగురు అన్నదమ్ములు రామారావు, లక్ష్మణ్ రావు, నారాయణ రావు,కాంతారావు. లక్ష్మణరావు షాద్ నగర్ లో హెడ్మాస్టర్ గా పని చేస్తూ రిటైర్డ్ అయ్యారు. వీరిలో కాంతారావు గతంలో గద్వాలలో వెంకటేశ్వర టైప్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటుచేసి అనేకమందికి టైపు శిక్షణ ఇచ్చారు. కాగా లక్ష్మణరావు కు భార్య కూతురు కుమారులు ఉన్నారు. లక్ష్మణరావు మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## కల్వకుర్తి ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన మాధవరెడ్డి




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి నూతన ఎస్సైగా జి, మాధవరెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకుల మండలంలో పనిచేసిన మాధవరెడ్డి బదిలీపై కల్వకుర్తికి వచ్చారు, ఇక్కడ పనిచేసిన ఎస్సై ఎ, రమేష్ నాగర్ కర్నూల్ విఆర్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో ఎస్సై మాధవరెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు, ఆర్థిక, ఆరోగ్య, రోడ్డు భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## సర్పంచు లను ఘనంగా సన్మానించిన ఆయా ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు






**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రం రేవల్లి గ్రామ సర్పంచ్ గౌతమి శివరాం రెడ్డి పదవీకాలం జనవరి 31తో ముగుస్తుందన్న మండల జెడ్పిటిసి భీమయ్య, సింగల్ విండో చైర్మన్ రఘు యాదవ్ ,మాజీ ఎంపీపీ జానకిరామ్ రెడ్డి ,ఆధ్వర్యంలో గ్రామంలోని గాంధీ విగ్రహం దగ్గర సభ ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల పదవి కాలంలో సర్పంచ్ చేసినటువంటి అభివృద్ధి పనులను, కరోన సమయంలో గ్రామస్థుల అందించిన సహాయ సహకారాలను, గ్రామంలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, ఇతర సౌకర్యాల గురించి విరివిగా మాట్లాడారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సఫాయి కార్మికులను ఎల్లవేళలా గమనిస్తూ, వారికి తగిన సూచనలు చేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండేటట్టు చూసుకున్నారని అన్నారు. రాబోయే కాలంలో కూడా గెలిచేటటువంటి సర్పంచలకు ఆదర్శంగా నిలిచారని చెప్పారు. నాగపూర్ గ్రామంలో సర్పంచ్ జ్యోతి ఉపసర్పంచ్ సునీత వార్డు మెంబర్ అరుణమ్మ, అరుణ, మల్లేష్, మహమూద్, మల్లయ్య లను గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు శాలువలు కప్పి సన్మానించడం జరిగింది. గత ఐదేళ్ల కాలంలో సర్పంచులు వార్డ్ మెంబర్లు అందరు కలిసి ఒక కుటుంబంలో గ్రామ అభివృద్ధికి ఎంత ఎంతో తోడ్పాటు అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ శ్రీనివాస్ రెడ్డి, బి శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకటయ్య గౌడ్, వెంకటేష్, వెంకటయ్య, నరేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. చెన్నారం గ్రామంలో గురువారం రోజు గ్రామపంచాయతీ సిబ్బంది అందరూ కలిసి పదవీకాలం ముగిసిన గ్రామ సర్పంచ్ రమేష్ మరియు గ్రామ పంచాయతీ పరిపాలన వర్గానికి అందరికీ ఘనంగా సన్మానం చేయడం జరిగింది. రమేష్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు నుండి గ్రామ అభివృద్ధికి అటు గ్రామస్తుల నుంచి ప్రభుత్వ అధికారుల నుండి తోటి పాలకవర్గం నుంచి ఎంతో మంచి సహాయ సహకారాలు అందాయని, వారి తోడ్పాటు వల్లే గా గ్రామాన్ని పలు రకాలుగా అభివృద్ధి చేశారని చెప్పారు.

## ప్రజాసేవ చేసే వారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారు

- పదవులు కాదు ప్రజాసేవే శాశ్వతం
- పదవి కాలం ముగిసిన సర్పంచ్ లకు ఘన సన్మానం
- జాతీయ నంది అవార్డు గ్రహీత డాక్టర్ నూకల శంకర్ బాబు




**లింగాల,మేజర్ న్యూస్ :** ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసే వారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని, పదవులు శాశ్వతం కాదు ప్రజాసేవే శాశ్వతమని జాతీయ నంది అవార్డు గ్రహీత, నూకల రాజమనెమ్మ పౌండేషన్ వ్యవస్థాపకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ నూకల శంకర్ బాబు అన్నారు. గురువారం లింగాల గ్రామ సచివాలయంలో నూకల రాజమనేమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవి కాలం పూర్తి చేసుకున్న మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల ప్రగతి తోనే దేశం పురోభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామాలలో సుపరిపాలనందిస్తూ పల్లె ప్రగతికి పాటుపడే ప్రజాప్రతినిధులకు ప్రజలు అండగా నిలుస్తారని అన్నారు. అన్ని బలాల కన్నా ప్రజా బలం గొప్పదని ప్రజా బలాన్ని పొందినవాడు నిజమైన నాయకుడని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సర్పంచ్లు వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అట్టడుగున ఉన్న నిరుపేదలకు అందే విధంగా పని చేస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలిచిన సర్పంచ్ల సేవలను కొనియాడారు. ప్రజలకు ఎంత సేవ చేసినా తక్కువేనని, ప్రజాసేవ నిరంతర ప్రక్రియగా మార్చుకున్న నాయకుడికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అధికార దర్పానికి తావు లేకుండా నిష్పక్షపాతంగా ప్రజలకు చేసేవారిని ప్రజలు చిరకాలం గుర్తించుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నా - సర్పంచ్ రమేష్ నాయక్

- సర్పంచ్ రమేష్ నాయక్ సేవలు మరువలేనివి ... ప్రజా ప్రతినిధులు ...
- బోడగుట్ట తండా పాలకవర్గాన్ని ఘనంగా వీడ్కోలు పలికిన గ్రామస్తులు...
- ఐదు ఏళ్లలో సహకరించిన ప్రజా ప్రతినిధులకు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు సర్పంచ్ రమేష్ నాయక్...





**బాలానగర్ మేజర్ న్యూస్ :** బోడగుట్ట తండా అభివృద్ధిలో సర్పంచ్ రమేష్ నాయక్ సేవలు మరువలేనివని గ్రామ అభివృద్ధిలో వారి పాత్ర ఎంతో కీలకమని గత ఐదు సంవత్సరాలలో గ్రామ అభివృద్ధికి పాలకవర్గ సభ్యులతో కలిసి వారు ఎంతో తోడ్పాటును అందించారని ప్రజాప్రతినిధులు గ్రామస్తులు సర్పంచ్ రమేష్ నాయక్ సేవలను కొనియాడారు. బుధవారం ఈమెరకు గ్రామా సర్పంచ్ వార్డు సభ్యుల పదవీకాలం ముగియడంతో కార్యక్రమం నిర్వాహకులు శ్రీను నాయక్, రమేష్ నాయక్ గ్రామస్తుల ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ ప్రథమ పౌరుడిగా ఐదేళ్లుగా విధులు నిర్వహించిన సర్పంచ్ రమేష్ నాయక్ , గ్రామస్తుల బాగు కోసం పని చేశారని వారి సేవలను కొనియాడారు. అనంతరం సర్పంచ్ రమేష్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం విధించిన తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించి, అనేక అభివృద్ధి కార్యక్రమాలలో పాలు పంచుకోవడం జరిగిందని ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేస్తే సత్ఫలితాలను సాధిస్తామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు దిగిపోక తప్పదని, ప్రజల మనలను పొందిన నాయకులు ప్రజల సేవలో మరియు గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని అభిప్రాయపడ్డారు రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు అలాగే గత ఐదు సంవత్సరాలలో నాకు పరిపాలనపరంగా సహకరించిన ప్రజా ప్రతినిధులకు అధికారులకు గ్రామస్తులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్, వీడ్కోలు సమావేశ నిర్వాహకులు శ్రీను నాయక్, రమేష్ నాయక్,బోడగుట్ట తండా గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి వివేకానంద ఆశయ సాధనకు కృషి చేద్దాం

### విగ్రహ దాత ఖాజీపూర్ సర్పంచ్ కల్పనా బచ్చిరెడ్డి





**కోయిలకొండ మేజర్ న్యూస్:** దేశ సంస్కృతిని ప్రపంచానికే చాటి చెప్పిన మహనీయుడు శ్రీ స్వామి వివేకానందని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విగ్రహ దాత ఖాజీపూర్ సర్పంచ్ కల్పనా బచ్చిరెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఉన్న శ్రీ స్వామి వివేకానంద చౌరస్తాలో శ్రీరామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతనంగా కం0స్య విగ్రహాన్ని ప్రతిష్టాపన చేశారు. ఈ సందర్భంగా విగ్రహ దాత మాట్లాడుతూ, సమాజంలో వివేకానంద అందించిన సేవలు ప్రశంసనీయమని ఆయన కొడియాడారు. యువత వివేకానందని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడిచినప్పుడు సమాజంలో గుర్తింపు ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శశికళభీ0 రెడ్డి, జెడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి , మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కృష్ణయ్య, వైస్ ఎంపీపీ పారుపల్లి కృష్ణయ్య, తాహ శీ ల్దార్ భరత్ గౌడ్, ఎస్సై రాఘవేందర్ , సర్పంచులు సత్యమ్మ నాగయ్య, టి. రాము ఆంజనేయులు యాదవ్, గోపాల్ యాదవ్, గంగన్న యాదవ్, ఎంపీటీసీ రోజా జగన్ గౌడ్, ఆంజనేయులు యాదవ్, శ్రీరామాంజనేయ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై హత్యాయత్నం కేసు నమోదు



**పానగల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కేతేపల్లి గ్రామానికి చెందిన నౌసోళ్ళ మైబుసమ్మ అనే మహిళపై అదే గ్రామానికి చెందిన నౌసోల్ల శేఖర్ అనే వ్యక్తి గురువారం హత్యాయత్నానికి పాల్పడిన సంఘటనలో శేఖర్ పై కేసు నమోదు చేయటం జరిగిందని పానగల్ ఎస్సై వేణు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శేఖర్ మైబుసమ్మ లు పక్కపక్క ఇండ్ల వాళ్లని మురుగునీరు ఇంటిముందు పాడుతున్న విషయంలో తరచూ గొడవ పడుతుండే వారని తెలిపారు, ఈ క్రమంలో గురువారం మురుగునీటి విషయంలో గొడవ పడుతూ శేఖర్ మైబుసమ్మ తో పాటు ఆమె భర్త మునిస్వామి లపై గొడ్డలితో దాడి చేసి గాయపరచాడని తెలిపారు, మునిస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వేణు తెలిపారు.

## వెల్దండ గ్రామ ముదిరాజ్. కమిటీ అధ్యక్షునీ గా శ్రీనివాస్



వెల్దండ. మండల కేంద్రంలో. గురువారం మండల ముదిరాజ్ మహాసభ కమిటీ అధ్యక్షులు బాదేపల్లి మల్లయ్య ముదిరాజ్ అధ్వర్యంలో వెల్దండ. గ్రామ ముదిరాజ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా గ్రామ ముదిరాజ్ కమిటీ అధ్యక్షులుగా బస్నమోని శ్రీనివాస్ ముదిరాజ్ ,ఉపాద్యాక్షులుగా తుంగా కుమార్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా తుంగా మల్లయ్య ముదిరాజ్, సహాయ కార్యదర్శిగా బయ్య విజయ్ ముదిరాజ్, కోశాధికారి గా అన్నేపు ప్రశాంత్ ముదిరాజ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూముదిరాజ్ లను బీసీ–డీ నుంచి బీసీ–ఎ సమస్య లపై పోరాడుతూనని అన్నారు. నాపై నమ్మకంఉంచి నియామకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ జిల్లా డైరెక్టర్ క్యాసరపు వెంకటయ్య ముదిరాజ్, ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు బస్నామోని లింగం ముదిరాజ్, మాసుల బాలరాజ్, మండల ముదిరాజ్ యూత్ అధ్యక్షులు బొక్కల శ్రీనివాస్ ముదిరాజ్, ఎం.కృష్ణ, పిల్లి దేవేందర్. బయ్య మల్లయ్య,రంగరాతి శ్రీశైలం.బొక్కల శేఖర్ యాదగిరి.బాలకృష్ణ. గోపాల్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## జర్నల్ ఇన్సూరెన్స్ 20 లక్షల చెక్కును అందజేసిన జనరల్ మేనేజర్

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన కావలి మన్యం మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎస్బిఐ నుండి వచ్చిన 20 లక్షల చెక్కును రీజినల్ మేనేజర్ కావలి సుమిత్ర కు అందజేశారు గురువారం గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ వికాస్ బ్యాంక్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ రీజినల్ మేనేజర్ వారణాసి రంజిత్ హాజరై మాట్లాడుతూ సకాలంలో రుణాలు చెల్లిస్తే వచ్చే ప్రయోజనాల గురించి క్లుప్తంగా వివరించారు గత సంవత్సరం ప్రమాదంలో చనిపోయిన కావలి మన్యం కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కులు అందజేశారు ఈ కార్యక్రమంలో గోపాలపేట బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ యాదవ్ నోడల్ ఆఫీసర్ సివి రమేష్ ఫీల్డ్ ఆఫీసర్లు సందీప్ సంజయ్ బీడీఎంలో నరేష్ సాయి కృష్ణ సర్పంచ్ పద్మమ్మ సురేష్ రెడ్డి తదితరులున్నారు.

## కుటుంబ కలహాలతో మహిళమృతి



**దామారగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన గొల్ల ఆనిత( 38 )బుధవారం సాయంత్రం 4గంటల సమయంలో భర్త వేదింపులు కారణంగానే మహిళ ఉరివేసుకొని మృతి చెందినట్లు సమాచారం మృతురాలికి ఇద్దరు మగపిల్లలు ఉన్నారు పోలీస్ స్టేషన్ సమీపంలో మృతురాలి బంధువులు మృతురాలి భర్త మోహన్ కుటుంబల మధ్య స్వల్ప ఘర్షణ చోటు చేసుకుంది ఇరు వర్గాలను పోలీస్‌లు చెదరగొట్టరు గురువారం మృతురాలి కుటుంబ సభ్యుల పిర్యాదుమేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వసంత తెలిపారు.

## బెల్టు షాపులు పెట్టుకుంటే పది వేలు

### నజరానా ప్రకటించిన ఎంఎల్ఏ

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** గ్రామాలలో విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన బెల్టు షాపులను బంద్ చేసేందుకు ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి దృష్టికి పలువురు మహిళలు తీసుకురావడం తో వెంటనే స్పందించి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ గారి తో మాట్లాడి చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఎస్పీ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.మద్యం గ్రామాలలో తగ్గించే మార్గాన్ని అనుసరించాలి ఉద్దేశించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో ప్రజలు ఏవిధంగా స్పందిస్తారో చూడాలి.

## గ్రామ సర్పంచ్ కు ఘన సన్మానం



మరికల్ మేజర్ న్యూస్: గత ఐదు సంవత్సరాలుగా మరికల్ మండలంలోని పెద్ద చింతకుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికై గ్రామని అభివృద్ధి సంక్షేమం వైపు తీసుకువెళ్లిన సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి పదవీకాలం ముగియడంతో గురువారం రైతు వేదిక దగ్గర ఆ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ యూత్ నాయకులు సంతోష్ కుమార్. అశోక్ కుమార్ రెడ్డి. దేవేందర్ గౌడ్. అంగనవాడి టీచర్స్. ఆశ కార్యకర్తల .గ్రామపంచాయతీ సిబ్బంది. గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తా



**- ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధి టిపిసిసి ఉపాధ్యక్షులు డా.మల్లు రవి**

**- అచ్చంపేటలోని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఇంట్లో మీడియా సమావేశం ఏర్పాటు**

**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** గతంలో 2019లో కాంగ్రెస్ పార్టీ నుంచి నాగర్ కర్నూల్ ఎంపీగా పోటీ చేశానని, అప్పుడు తనకు 3 లక్షల ఓట్లు వచ్చాయని ?రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లు రవి గుర్తు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా జిల్లా ఎమ్మెల్యేల గెలుపు కోసం తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నానని, అభివృద్ధి కోసం ఎల్లవేళలా అందరికీ అండగా ఉంటూ కృషి చేశానని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ నుండి బరిలో ఉంటానని డాక్టర్ మల్లు రవి స్పష్టం చేశారు అచంపేట పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకై నిరంతరము ఈ ప్రాంతంలో తిరుగుతూ పార్టీ బలోపేతం కొరకై పని చేశాను పార్లమెంట్ పరిధిలోని ఐదు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గెలవడం జరిగింది కాబట్టి వచ్చే ఎన్నికల్లో తనకు నాగర్కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలని అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి దీపా దాస్ మున్సి.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కలిసి విన్నవించడం జరిగిందని తెలిపారు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని నాలుగు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా మేమందరం కూడా డాక్టర్ మల్లు రవి నాయకత్వాన్ని బలపరుస్తున్నాము... గత కొన్ని సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి లాయల్టిగా పార్టీ నాయకుల మధ్య సమస్యలను నాయకులను సంయమనం చేస్తూ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడానికి కృషి చేశారని అన్నారు డాక్టర్ మల్లు రవికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానాన్ని కేటాయించాలని నాగర్కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం.. పార్టీ అధిష్ఠానం నిర్ణయానీకి కట్టుబడి పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలు అందరూ కూడా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకై పని చేయాలని పిలుపనిచ్చారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నామమాత్రంగా, సర్పంచులకు సన్మానాలతో ముగిసిన సర్వసభ్య సమావేశం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఎంపీపీ కొమ్ము మధు అధ్యక్షతన గురువారం జరిగిన సర్వసభ్య సమావేశం నామమాత్రంగా జరిగింది వచ్చిన సర్పంచ్లకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై అధికారులు వివరణ ఇవ్వడం జరిగింది. వ్యవసాయ, రెవెన్యూ, మంచినీటి సరఫరా, ప్రాథమిక విద్య, ఈజీఎస్,, విద్యుత్ శాఖ తదితర అంశాలపై చర్చ జరిగింది. మండలంలో పశువులకు చికిత్స చేయాలంటే డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని సర్పంచులు ఆరోపించారు, నేటి సరఫరా సరిగా లేదని, పెద్దపల్లికి ఇంతవరకు నీటి సౌకర్యం సరిగా కల్పించడం లేదని ఎంపిటిసి సభ్యురాలు ఆరోపించారు భూ సమస్యలు, ధరణి సమస్యలు పరిష్కారం కానిది ఇంకా 780 ఉన్నాయని తాసిల్దార్ తెలిపారు మంచినీటి సరఫరా వేసవికాలంలో ప్రజలందరికీ అందే విధంగా చూస్తామని అధికారులు సభ్యులకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధు తో పాటు, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి,, వైస్ ఎంపీపీ విజయనిర్మల, ఎంపీడీవో భాస్కర్, తాసిల్దార్ మురళీమోహన్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి, అధికారులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందించాలి...



### జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారి రామ్ లాల్....

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారి రామ్ లాల్ తెలిపారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినిలవసతులు, స్టోర్ రూమ్, వంటగదిని ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు అందించాలని వార్డెన్ కు ఆదేశించారు. రానున్న పదో తరగతి పరీక్షల కోసం విద్యార్థినీలను సంసిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థినిలతో ఆయన మాట్లాడి వసతి గృహంలోని సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఆపరేషన్ స్మైల్-ఎక్స్ బృందం దాడులలో 75 మంది బాల కార్మికులకు విముక్తి - జిల్లా ఎస్పీ రితిరాజ్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్–ఎక్స్ బృందం దాడులు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా 75 బాలకార్మికులను గుర్తించి వారిని పని నుండి విముక్తి కలిగించడం జరిగిందని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా అదనపు ఎస్పీ ఎన్.రవి పర్యవేక్షణలో ఆపరేషన్ స్మైల్–ఎక్స్ బృందం జిల్లా లోని పట్టణాలలో, గ్రామల పరిసరాలలో బట్టల షాప్ లలో, ఆటో మొబైల్ షాపుల్లో, కిరణాల షాప్ లలో పని చేస్తున్న 75 మంది బాల కార్మికులను గుర్తించి పట్టుకోవడం జరిగిందని, ఇందులో 43 మంది అమ్మాయిలు ఉండగా 32 మంది బాలురు ఉన్నారన్నారు. ఆపరేషన్ స్మైల్ ఎక్స్ బృందం గుర్తించి పట్టుకున్న వారిని డిసిపిఓ వారికి అప్పగించడం జరిగిందని తెలిపారు. తదుపరి పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి పిల్లలకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని ఎస్పీ తెలిపారు. పట్టుకున్న వారిలో నలుగురు బాలురను అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో చేర్పించడం జరిగిందని అన్నారు. ఎవరైనా జిల్లా లో బాల బాలికల ను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని, తమ చిన్నారుల మంచి భవిష్యత్ కు తల్లి దండ్రులు తోడ్పడాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్ 100 కి కానీ 1098 కి కానీ కాల్ చేసి వారికి సమాచారం ఇవ్వగలరని ఎస్పీ సూచించారు.

## మహబూబ్నగర్ జిల్లా వాసి అయోధ్య రామయ్య దర్శనంతో జన్మ ధన్యం...



**మహబూబ్నగర్, దేవరకద్ర మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి చెందినటువంటి. కే రాజా రమేష్ అనే ఒక వ్యాపార వేత్త. గత నెల జనవరి 29 .30వ తేదీ నాడు. ఉత్తర ప్రదేశ్ లోని. అయోధ్య రామ జన్మభూమి రామాలయం. లో శ్రీరాముడు ప్రాణప్రతిష్ట చేసుకున్నటువంటి బలరాముడి. శ్రీరాముని దర్శించు కోవడం జరిగింది అని నాకు చాలా సంతోషంగా ఉంది అని నా జన్మ ధన్యమైంది.అని అంటూ జిల్లా వాసి కె రాజా రమేష్ తెలిపారు ఈ సందర్భంగా వారిని వివరణ అడగగా. మొట్టమొదటిసారిగా. అయోధ్యలో వేసినటువంటి సర్వంగా సుందరంగా రూపుదిద్దుకున్నటువంటి. అయోధ్య రామ జన్మభూమి రామయ్య దర్శించుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది అంటూ. ఆలయంలోని ప్రత్యేకంగా. 108 అడుగుల బాహుబలి ఆగారబత్తి చాలా అద్భుతంగా ఉందని. రాముల వారి ఆలయంలోని గంట మోగితే నాలుగు కిలోమీటర్ల వరకు ఓం అనే ధ్వనించే శబ్దం వినపడుతూ ఉంటుందని. చాలా అద్భుతంగా ఉందని. ఇలా ఎన్నో రకాల చాలా ఊహించని కంటికి కనబడనటువంటి అద్భుతాలు అయోధ్యలో వెలసి ఉన్నాయని. వారు తెలిపారు.

# పోలీస్ అధికారులను సన్మానించిన వివేకానంద యూత్ సభ్యులు



అల్లంపూర్ మేజర్ న్యూస్: అలంపూర్ పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఏ నాగరాజును బదిలీపై వెళ్తున్న ఎస్సై ఎం రమేష్ ను అలాగే జోగులాంబ గద్వాల డిఎస్పి వెంకటేశ్వర్లు అలంపూర్ రాజులను అలంపూర్ వివేకానంద యూత్ అధ్యక్షుడు రజిని బాబు యూత్ సభ్యులు ఆధ్వర్యంలో అలంపూర్ పోలీస్స్టేషన్లో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే ఎన్నికలలో అల్లంపూర్ ఎస్సై ఎం రమేష్ విధుల పట్ల అంకితభావంతో అందరి మా నానాలు పొందాడని వివేకానంద యూత్ అధ్యక్షుడు రజని బాబు తెలిపారు. ఎమ్మెల్యే ఎన్నికలలో మండలంలోని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు స్వేచ్ఛగా సమయస్ఫూర్తితో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అందరి సహకారాలు పొందారని కొనియాడారు. అలాగే ప్రస్తుత ఎస్సై ఏ నాగరాజు కూడా మండలంలో గ్రామాలలోని ఉన్న ప్రజల సహాయ సహకారాలతో ఎలాంటి గొడవలు జరగకుండా తమ విధుల పట్ల అంకితభావంతో నిధులు నిర్వహించే విధంగా అందరం పోలీసులతో సమైక్యత భావంతో కలిసి ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఏ నాగరాజును కోరారు. ఈ సందర్భంగా డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలతో పోలీసులు సంబంధాలు పెంపొందించుకొని ప్రతి పౌరుడు పోలీస్ స్టేషన్ కు వచ్చినప్పుడు వారికి పోలీసులు సమయస్ఫూర్తితో మర్యాదపూర్వకంగా సమస్యను పరిష్కరించే విధంగా ప్రతి పోలీసు అంకితభావంతో ప్రజలతో కలిసిమెలిసిపోవాలని అన్నారు. సిఐ రాజు మాట్లాడుతూ పోలీసులు ప్రజలు మధ్య స్నేహపూర్వకమైన సంబంధాలు ఉండాలని ప్రజలతో కలిసి మెలిసి ఉన్నప్పుడే పోలీస్ పై నమ్మకం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు నాగమల్లయ్య మల్లికార్జున్ భాగమతిలేటి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్లు పట్టివేత....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అక్రమంగా ఇసుక తరలిస్తున్న 7 టిప్పర్లను విజిలెన్స్ అధికారులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. గురువారం విజిలెన్స్ సిఐ అప్పయ్య తెలిపిన వివరాలు రీజినల్ విజిలెన్స్ ఎస్పీ ఫజబుల్ రహమాన్ ఆదేశాల మేరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గత రెండు రోజులుగా అక్రమ ఇసుక రవాణా పై నిఘ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాంట్లో భాగంగానే కల్వకుర్తి పట్టణ పరిసరాల్లో ఏడు ఇసుక టిప్పర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేసినట్లు అప్పయ్య వెల్లడించారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రామాపురంలో మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకోవడం జరిగిందన్నారు. సదరు టిప్పర్ల విషయం మైనింగ్, రవాణా శాఖల అధికారులకు సమాచారం అందజేసినట్లు తెలిపారు, ఇసుక టిప్పర్లకు సంబంధించి అనుమతులు పరిశీలించి అధిక లోడుతో ఉన్నట్లయితే జరిమానా విధించడం జరుగుతుందని సీఐ అప్పయ్య తెలిపారు, అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, సిఐ వెంట ఎమ్మార్వో రాజశేఖర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యార్థులు భాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మన సేవా సమితి అధ్యక్షులు వి.వేణుగోపాల్ అన్నారు. గురువారం మండలంలోని ఎల్లికట్టలో మన సేవా సమితి ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరు పేద విద్యార్థిని విద్యార్థులకు సబ్బులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి ఉత్తములుగా ఎదగాలని, తమ కలలను సాకారం చేసుకోవాడానికి పాఠశాల విద్యను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి అభ్యసన నైపుణ్యాలను కలిగి ఉండాలని ఆ దిశగా అధికారులు, ఉపాధ్యాయులు సంసిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థులు వంద శాతం పాఠశాలకు హాజరై పాఠశాలలోని నిర్వహించే అన్ని రకాల కార్యక్రమాల్లో పాల్గొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పద్మ, ఉపాధ్యాయురాలు చంద్రకళ, సభ్యులు బాల సైదులు, ప్రవీణ్ కుమార్, కరుణాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శివసేన రెడ్డికి ఎంపీ టికెట్ కేటాయించాలి

### జిల్లా యువజన కాంగ్రెస్ ఆర్టీఐ చైర్మన్ కొంకి రమేష్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి కి ఎంపీ టికెట్ కేటాయించాలని జిల్లా యువజన కాంగ్రెస్ ఆర్టీఐ చైర్మన్ కొంకి రమేష్ పేర్కొన్నారు. శివసేన రెడ్డి రాష్ట్రం అంతటా ఎన్నో ఉద్యమాలు చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలిచారని, గత ప్రభుత్వం ఆయనపై అనేక అక్రమ కేసులు పెట్టిన భయపడకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం పని చేశారని అన్నారు. యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం బీజేపీపై పోరాడి తన కాలు విరిగిన వెనకడుగు వేయకుండా తెలంగాణ యువత భవిష్యత్తు కోసం కొట్లాడారని అన్నారు. టీఎస్పీఎస్సీ లో జరిగిన అక్రమాలపై యువత పక్షాన దీక్షలు చేసి అగ్నిపథ్ పథకంలో సైతం అసువులు బాసిన బాధిత కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. ప్రభుత్వం అక్రమంగా అన్యాయంగా జైలు గోడల్లో బంధించిన బయపడలేదన్నారు. నిరుద్యోగుల ఉద్యోగాల కోసం ధర్నాలు ఎమ్మెల్యే, కలెక్టర్, ముఖ్యమంత్రి కార్యాలయాలు సైతం ముట్టడించారన్నారు. పార్టీ గెలుపుకోసం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్రం అంతటా బస్సు యాత్ర చేపట్టి పార్టీ గెలుపులో కీలకమైన వ్యక్తులలో ఒకరిగా నిలిచారని, అలాగే పార్టీ గెలుపే లక్ష్యంగా మొన్న జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ను కూడా త్యాగం చేసి అభ్యర్థి గెలిపించుకున్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి యువత భవిష్యత్తు కోసం గత ముందు నుంచి సీఎం రేవంత్ రెడ్డి అడుగులో అడుగైన శివసేన రెడ్డి కి ఎంపీ టికెట్ కేటాయించాలని ఆయన అన్నారు.

## నల్లమల అడవులలో భారీగా చెలరేగిన మంటలు



- చెలరేగిన మంటలను అదుపు చేసిన ఫారెస్ట్ అధికారులు
- ఘటనపై స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించిన అటవీ శాఖ మంత్రి సురేఖ

**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట నియోజక వర్గంలోని నల్లమల అడవులలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుని మంటలు చెలరేగాయి దోమలపెంట రేంజ్ పరిధిలో కొల్లంపెంట. కొమ్మనపెంట. బురెడుపలి పరిధిలో సుమారు 10 హెక్టార్లలో మంటలు వ్యాపించాయి అని దోమలపెంట రేంజ్ అధికారి గురు ప్రసాద్ తెలిపారు విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు ఫైర్ సిబ్బంది సహాయంతో మంటలను అదుపు చేశారు ఘటనపై రాష్ట్ర అటవీ శాఖ మంత్రి సురేఖ స్పందించి ఘటనకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అదే విధంగా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు మంటల వ్యాప్తికి అనుమానితూనీగా అమ్రాబాద్ మండలం ఎల్మపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని గుర్తించి కేసు నమోదు చేశామని తెలిపారు మంటలు వ్యాపించిన సమయంలో ఆ వ్యక్తి అక్కడే వున్నట్లు తెలిపారు అదే విధంగా మంటలు పూర్తి స్థాయిలో అదుపులోకి వచ్చాయని రేంజ్ అధికారి తెలిపారు.

## తల్లిని హతమార్చిన కన్న కొడుకు









**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** జన్మనిచ్చిన తల్లిని కడతేర్చిన ఘటన వనపర్తి జిల్లా పెద్దమందడి మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామం, బండకాడి తండాలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గురువారం ఉదయం బండకాడి తండా కు చెందిన వత్తేవత్ చిన్నమ్మ(50) ను తన పెద్ద కుమారుడు వత్తేవత్ రాజు (35) కిరాతకంగా కత్తి పీట తో తల్లి గొంతు కోసి హత్య చేశాడు. సమాచారం అందుకున్న ఎస్సై హరిప్రసాద్ సంఘటన స్థలం చేరుకొని వివరాలు సేకరించి, విచారణ చేపట్టారు. కుటుంబ సభ్యులు, స్థానికుల ఆధ్వర్యంలో వత్తేవత్ చిన్నమ్మ మృత దేహం ను వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్ట్ మార్టం నిమిత్తం తరలించారు. ఎస్సై హరిప్రసాద్ మాట్లాడుతూ... హైదరాబాద్ లో ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న రాజు అనారోగ్యంతో ఇంటికి వచ్చాడని, కుటుంబ కలహాల కారణంగా, తాగిన మైకంలో తన తల్లిని హతమార్చినట్టు ప్రాథమిక విచారణలో తెలిందని, నిందితుడు రాజు నాయక్ పరారీలో ఉన్నాడని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని ఎస్సై హరిప్రసాద్ తెలిపారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి - జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి పేర్కొన్నారు. జిల్లాలో ఆపరేషన్ స్మైల్ -10 కార్యక్రమం జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించడం జరిగిందని, నెల రోజులలో వనపర్తి జిల్లాలో బాల కార్మికులను పనిలో పెట్టుకొన్న వారి పై 13 ఎఫ్ఐఆర్ జారీ చేశారు. 101 మంది బాల కార్మికులను విముక్తి కల్పించడం జరిగిందని, అందులో 83 మంది బాలురు, 18 బాలికలు మొత్తం 101 %జఔజ% చైల్డ్ వెల్ఫేర్ సెంటర్ వారికి అప్పజెప్పి బాల కార్మికుల యజమానులకు, బాల కార్మికుల తల్లిదండ్రులను పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని ఎస్పి వెల్లడించారు. తల్లిదండ్రులు తమ తాత్కాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పిల్లల భవిష్యత్తును నాశనం చేయరాదని సూచించారు. జిల్లాలో బాలకార్మికులు లేకుండా ప్రజలందరూ సహకారం అందించాలని ఆమె కోరారు. చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి మొహం లో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, జిల్లాలో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్న , శారీరకంగా, మానసికంగా , లైంగిక ఇబ్బందులు ఎదుర్కొంటే స్థానిక పోలీసు అధికారులకు గానీ, 1098 లేదా డయల్- 100 ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్-10 బృందంలో పని చేసిన పోలీసు అధికారులు , సిబ్బందిని , వివిధ డిపార్ట్మెంట్ అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అంజద్, హెడ్ కానిస్టేబుల్ సుగుణ, కానిస్టేబుల్స్ ఆంజనేయులు, స్వామి నరసింహ, సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం



**పానగల్, మెజర్ న్యూస్ :** గ్రామపంచాయతీల సర్పంచుల పదవీకాలం ముగియడంతో శుక్రవారం నుండి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం కానుంది మండలంలోని 28 గ్రామపంచాయతీలకు క్లస్టర్ల వారిగా ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ ఉత్తర్వులు జారీ చేశారు, మండలంలో 8 క్లస్టర్లుగా విభజించి క్లస్టర్ కు మూడు నుండి నాలుగు పంచాయతీలను కేటాయించారు, మండల పరిధిలోని చింతకుంట దొండాయిపల్లి మల్లాయిపల్లి గ్రామాలకు ఒక క్లస్టర్ గా ఎంపిక చేసి ఇరిగేషన్ శాఖ ఏఈ వెంకటయ్య ను ప్రత్యేక అధికారిగా నియమించారు, కదిరేపాడు మాధవరావుపల్లి పానగల్ శాఖాపూర్ గ్రామాలకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మి కుమార్, చిక్కేపల్లి శాఖాపూర్ తండా తెల్లరాళ్లపల్లి తెల్లరాళ్లపల్లి తండాలకు పంచాయతీరాజ్ ఏఈ విద్యాసాగర్ రెడ్డి, అన్నారం దావాజిపల్లి వెంగలాయిపల్లి గ్రామాలకు పశు వైద్యాధికారి డాక్టర్ శ్యామ్, బహదూర్ గూడెం బండపల్లి జమ్మాపూర్ గ్రామాలకు మండల వ్యవసాయ అధికారి సాజిద్ రహమాన్, బుసిరెడ్డిపల్లి కేతేపల్లి నిజామాబాద్ గ్రామాలకు మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, అన్నారం తండా గోప్లాపూర్ కిష్టాపూర్ రేమోద్దుల గ్రామాలకు ఇన్చార్జి ఎంపీడీవో రఘురాములు, దావుత్ ఖాన్ పల్లి కేతేపల్లి మహ్మదాపూర్ రాయినిపల్లి గ్రామాలకు ఇన్చార్జి తహసిల్దార్ అశోక్ కుమార్ లు ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు, ప్రత్యేక అధికారులు వారి వారికి కేటాయించిన గ్రామాలలో శుక్రవారం పంచాయతీ కార్యాలయాలలో బాధ్యతలు చేపట్టనున్నారు.

## మామిడి శామ్యూల్ కి ఘన సన్మానం



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** దళిత క్రిస్టియన్ దండోరా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ గా నియమింపబడ్డ మామిడి శామ్యూల్ ని వివిధ ప్రజా సంఘాల మరియు దళిత సంఘాల నాయకులు ఎస్. సి కమ్యూనిటీ హాల్ నందు ఘనంగా సన్మానించారు , సన్మానించిన వారిలో ఫూలే అంబేద్కర్ జాతర ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బోయపల్లి నర్సిములు, మాదిగ జె.ఏ.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డమీది గోపాల్ , బి.ఎస్ .ఐ. ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జుట్ల రవి కుమార్, ఉపాధ్యక్షులు జాన్సన్ బాబు, తెలంగాణ దళిత సేన రాష్ట్ర కన్వీనర్ గద్వాల రామలింగం, మాదిగ జె.ఏ.సి ఎయిర్టెల్ కృష్ణ, ప్రజా సంఘాల జిల్లా అధ్యక్షులు అంకిళ్ళ రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సీ సీ కుంట మండల ప్రత్యేక అధికారులు వీరే




**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** గ్రామ సర్పంచుల కాలపరిమితి ముగియడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలన తీసుకొచ్చింది దీనిలో భాగంగా గురువారము జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా మండలం లోని ఆయా గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలకు ప్రత్యేక అధికారులు వీరే..చిన్న వడ్డేమాన్. ,ఎదులాపూర్ నెల్లికొండి గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్ గా ఎంపీడీవో ఏ .శ్రీనివాసరెడ్డి 2.సీతారాంపేటముచ్చింతల. స్పెషల్ అధికారిగా ఆర్ అండ్ బి. ఏ. ఈ. శ్రీరామ్ రెడ్డి,
3.తిరుమలా పూర్ ,పెద్ద వడ్డె మాన్, ఉంద్యాల గ్రామాలకు ప్రత్యేక అధికారిగా తహసిల్దార్. సి .కృష్ణయ్య
4.బందర్ పల్లి, లాల్ కోట ,పల్లమర్రి గ్రామాలకు ఎంఈఓ. లక్ష్మణ్ సింగ్
5. పర్దిపూర్పర్దిపూర్, అప్పంపల్లి , గోప్యనాయక్ తాండ గ్రామాలకు ఎంపీ ఓ. అనిల్ కుమార్
6.దమగ్నాపూర్, దాసరిపల్లి, గూడూరు గ్రామాలకు ఏవో. రాజేష్ ఖన్నా
7. అల్లిపూర్, కురుమూర్తి గ్రామాలకు. ఏఈ. రఘు, 8. చిన్నచింతకుంట.అమ్మాపూర్, మద్దూర్.గ్రామాలకు మండల ప్రత్యేక అధికారి. శ్రీనివాస్ లను జిల్లా కలెక్టర్ నియమించి నట్లు. ఎంపీడీవో తెలిపారు. ప్రత్యేక అధికారులుగా నియమింపబడిన అధికారులు నేడు పదవీ బాధ్యతలు చేపడతారని ఆయన తెలిపారు.

## ఎస్సై ల ను సన్మానించిన జర్నలిస్టులు






**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో నాగర్ కర్నూల్ వి ఆర్ కు బదిలీపై వెళ్తున్న ఎస్సై ఏ, రమేష్ ను, కల్వకుర్తి ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మాధవరెడ్డి లను కల్వకుర్తి జర్నలిస్టులు శాలువాతో ఘనంగా సన్మానించారు, కల్వకుర్తి ప్రాంతంలో ఎస్సైగా రమేష్ చేసిన సేవలను కొనియాడారు, నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై మాధవరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శ్రీనివాస్, రాంచందర్, అశోక్, నిరంజన్, సురేష్, సిరాజ్ తదితరులు ఉన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ సద్గురు గుడికల్ శ్రీ గురు అల్లిపీర స్వామి వారి ఆశ్రమము కొరకు చందా



**అయిజ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం రాజపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ గుడికల్ శ్రీ గురు అల్లిపీర స్వామి వారి ఆశ్రమము కొరకు అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు 50000 యాభై వేల రూపాయలు చందా ఇవ్వడం జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అయిజ మండల ప్రజల మీద శ్రీ శ్రీ శ్రీ సద్గురు గుడికల్ శ్రీ గురు అల్లిపీర స్వామి వారి ఆశిష్యులు ఉండాలని ప్రార్థించినట్లు తెలియజేశారు. ఆశ్రమ నిర్మాణం వేగవంతంగా పూర్తి కావాలని, ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి కావాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో పులిజల్ గ్రామ ప్రజలు రాజాపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పులికల్ గ్రామ ప్రజలు మరియు రాజపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బైరంపల్లి రోడ్డుకి తప్పని తిప్పలు

**మాగనూరు మేజర్ న్యూస్ :** మండలంలోని బైరంపల్లి గ్రామస్తులు ఎన్నో ఏండ్ల కల సహకారమయ్యే రోజు రానే వచ్చింది అనుకున్న తరుణంలో రోడ్డుకి గ్రహణం వీడడంలేదు. ఎన్ని ప్రభుత్వాలు మారినా గ్రామస్తుల కోరిక నెరవేరడం లేదు .దీనికి కారణం రోడ్డు నిర్మాణ సమయంలో నేరడగం రైతులు ఆ రోడ్డు నిర్మాణ పనులు అడ్డుకోవడం జరిగింది. కారణం వారి ధరణి పట్టాదారు పాస్ పుస్తకాలలో మాయెక్క భూములు తీసివేస్తారని దానికి నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తే గాని రోడ్డు వేయడానికి సహకరిస్తామని కరాకండిగా చెప్పేస్తున్నారు .కానీ నేటి వరకు అధికారులు పట్టించుకోవడం లేదు వెంటనే రైతులకు ప్రభుత్వం తరపునుంచి ఏమైనా హామీలు ఇస్తే వారు సహకరిస్తారు. గత ప్రభుత్వంలో జడ్పిటిసి నిధుల ద్వారా మరియు ఉపాధి హామీ ద్వారా గత మూడు సంవత్సరాల నుంచి రోడ్డును బాగు చేసుకోవడం జరిగింది. కానీగత ప్రభుత్వం ప్రస్తుతం 65 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది ,ఎలక్షన్ కోడ్ రావడంతో పనుల నిర్మాణం ఆగిపోయాయి, కానీ రెండు నెలల క్రింద రోడ్డు నిర్మాణం పనులు చేయడానికి కాంట్రాక్టర్ వచ్చి పనులు చేయడానికి పూనుకున్నాడు కల్వర్టుల నిర్మాణం కొరకు పునాదులు తీసి బెడ్ వేయడం జరిగింది. ఆ బెడ్ పై పైపులు వేసి కల్వర్టు నిర్మాణం పూర్తి చేద్దామని వెళితే నేరేడగ దారి పొడవునా నష్టపోయే రైతులు వచ్చి పనులను ఆపడం జరిగింది. రైతు పక్షాన ప్రభుత్వం తరపునుంచి స్పష్టమైన హామీ వస్తే గాని రోడ్డు పనులు మేము జరగనివ్వమని వాపోతున్నారు. బైరంపల్లి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వెంటనే ప్రభుత్వాధికారులు వచ్చి స్పష్టమైన హామీ రైతులకు ఇచ్చి రోడ్డు నిర్మాణం పనులని సజావుగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని బైరంపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

## బిజెపి పార్టీ సర్పంచులను సన్మానించిన ఏపీ మిథున్ రెడ్డి



**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** గత ఐదు సంవత్సరాలుగా గ్రామస్థాయిలో ప్రజలకు సేవలు అందించి ,ప్రతిపక్ష పాత్రను పోషించిన ప్రజాప్రతినిధులు ధర్మాపూర్ సర్పంచి శ్రీనివాసరెడ్డి. చౌదర్పల్లి సర్పంచి శంకరమ్మ. మణికొండ సర్పంచి బొంగు గంగన్న లను గురువారం పాలమూరు నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏపీ మిథున్ రెడ్డి తన నివాసంలో ఘనంగా సత్కరించారు.మితున్ మాట్లాడుతూ, పదవీకాలం మాత్రమే పూర్తి అయింది కానీ ప్రజలు మీపై పెట్టుకున్న అసలు, విశ్వాసాన్ని ,నమ్మకాన్ని బాధ్యతగా తీసుకొని ఇంకా వారి అవసరాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాల్సిన బాధ్యత గ్రామస్థాయిలో మీ పై చాలా ఉందన్నారు. అందుకు పార్టీ తరఫున మీకు అండగా నేనున్నానని వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొని గెలిచేందుకు సిద్ధంగా ఉండాలని వారికి సూచించారు. పాలమూరు నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి పార్లమెంటు వరకు వచ్చే ఎన్నికల్లో బిజెపి దే ఘన విజయం ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి. జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి. నాయకులు పాండురంగారెడ్డి. అచ్చు గట్ల అంజయ్య. రాజు గౌడ్. రఘురాం గౌడ్ .జాన్ శ్రీనివాసులు. నర్సింలు. శ్రీశైలం యాదవ్. బుడ్డన్న. తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ ప్రయోగ పరీక్షలు



**మహబూబ్ నగర్ విద్యా విభాగం మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ప్రయోగ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొదటి స్పెల్ లో భాగంగా 17 కళాశాలల్లో జనరల్ ప్రాక్టికల్స్, 10 కళాశాలల్లో ఒకేషనల్ ప్రాక్టికల్స్ నిర్వహించబడ్డాయని తెలిపారు. పరీక్షల కన్వీనర్ డా.శ్రీధర్ సుమన్ పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి పలు సూచనలు చేసారు. కళాశాల సిబ్బంది విద్యార్థులకు ఇబ్బందిలేకుండా చూడాలని, ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించడానికి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరీక్షలు ఉదయం 9 గం నుండి 12 గం. వరకు, మధ్యాహ్నం 2 గం. నుండి 5 గం.ల వరకు నిర్వహించారు. ఉదయం జనరల్ 648 విద్యార్థులకు గాను, 631 మంది విద్యార్థులు హాజరు కాగా, 17 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. ఒకేషనల్ 1139 విద్యార్థులకు గాను, 1036 మంది విద్యార్థులు హాజరు కాగా, 103 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జనరల్ 541 విద్యార్థులకు గాను, 528 మంది విద్యార్థులు హాజరు కాగా, 13 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ 1097 విద్యార్థులకు గాను, 1054 మంది విద్యార్థులు హాజరు కాగా, 43 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

## పీ యూ రిజిస్ట్రార్ గా ప్రొ పిండి పవన్ కుమార్





**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ గా ప్రొఫెసర్ పెండి పవన్ కుమార్ ను విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ లక్ష్మీకాంత రాథోడ్ నియమించారు. గురువారం పవన్ కుమార్ రిజిస్టర్ గా బాధ్యత చేపట్టారు .పవన్ కుమార్ ను ఒప్పంద అధ్యాపకుల సంఘం తరపున మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పీ యూ రిజిస్ట్రార్ గా బాధ్యతలు చేపట్టిన ప్రొ పిండి పవన్ కుమార్ ను ఒప్పంద అధ్యాపకుల సంఘం తరపున మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రొ పవన్ మాట్లాడుతూ, యూనివర్సిటీ అభివృద్ధి లో అందరూ బాగా స్వాములు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమం లో రవి కుమార్, డా జంగం విశ్వనాథ్,డా అర్జున్ కుమార్, డా భూమయ్య, డా శ్రీధర్ రెడ్డి, డా ప్రభాకర్ రెడ్డి, డా బషీర్ అహ్మద్, కరుణాకర్ రెడ్డి,గాలేన్న ఈశ్వర్, రవికాంత్, డా నాగసుధ జయనాయకి, విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవే భారతీయ జనతా పార్టీ లక్ష్యం

### గావ్ చలో( పల్లెకు పోదాం) అభియాన్ విజయవంతం చేద్దాం

### బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** గురువారం మండల కేంద్రంలో బిజెపి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గావ్ చలో (పల్లెకు పోదాం) అభియాన్ కార్యక్రమ సమావేశం మండల బిజెపి అధ్యక్షుడు కావలి నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం తద్వారా వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ప్రజల మద్దతు కూడగట్టి అన్ని వర్గాల ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలి గౌరవ బిజెపి జాతీయ అధ్యక్షులు శ్రీ జగత్ ప్రకాష్ నడ్డా మార్గదర్శకత్వంలో గావ్ చలో అభియాన్ కార్యక్రమాలను మండలంలో ప్రతి గ్రామంలో అన్ని బూతులో ప్రవాసీ కార్యకర్తలు 24 గంటలు పాటు మీకు కేటాయించిన బూతులో ఈ అభియాన్ విజయవంతంగా అమలు చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజేశ్వర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి, బిజెపి పార్లమెంటు బుడ్డన్న బిజెపి పార్లమెంట్ మీడియా కన్వీనర్ తిరుపతి రెడ్డి బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు జనార్దన్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రవి గౌడ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వాసుదేవ్, భాస్కర్, శేఖర్ , గిరిజన మోర్చా మండల అధ్యక్షులు నరేష్ నాయక్ ,నాయకులు వెంకట్ రెడ్డి,భీమయ్య, లక్ష్మణ్, మహేష్ , నరేష్, అంజి, చంద్రశేఖర్, కోస్గి రాములు ,ఆంజనేయులు, భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శివసేన రెడ్డికి ఎంపీ టికెట్ ఇవ్వాలి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డికి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో టికెట్ కేటాయించాలని వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ ఆర్టీఐ చైర్మన్ కొంకి రమేష్ కోరారు గురువారం విలేకరులతో మాట్లాడుతూ శివసేన రెడ్డి రాష్ట్రమంతటా ఎన్నో ఉద్యమాలు చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలచాలని గత ప్రభుత్వం ఆయనపై ఎన్నో అక్రమ కేసులు పెట్టిన భయపడకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం పనిచేశారని గుర్తు చేశారు పార్టీ గెలుపు కోసం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్రమంతటా బస్సు యాత్ర చేపట్టి గెలుపు కోసం కృషి చేశారన్నారు ఎమ్మెల్యే టికెట్లు త్యాగం చేసి అభ్యర్థిని గెలిపించుకున్నారని తెలిపారు.


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన

విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9948271112,
7702532903